01ATP22FF_01ATP22FF.qxd 22-12-2022 PM 11:11 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 23 డిసెంబర్ 2022 పేజీలు : 04




డిపిఓ ప్రభాకర్‌రావు

# పదేళ్ల సమస్యకు స్పందన ద్వారా పరిష్కారం

**- డిపిఓ ప్రభాకర్‌రావు చొరవతో బాధితురాలికి అందిన రూ.27లక్షల వేతనం**

**అనంతపురం సిటీ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

తన భర్త మృతితో కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం పొంది టెక్నికల్ కారణాల వల్ల పదేళ్లుగా ఉద్యోగం చేస్తున్నా జీతం పొందని పారిశుద్ధ్య కార్మికురాలికి స్పందన కార్యక్రమం మార్గం చూపగా, డిపిఓ ప్రభాకర్‌రావు చొరవతో రూ.27 లక్షలు పారిశుద్ధ్య కార్మికురాలికి వేతనం అందింది. స్పందించే మనసుంటే సమస్యలకు పరిష్కారం లభిస్తుందనడానికి సులోచనమ్మకు అందిన రూ.27లక్షల వేతనం నిదర్శనంగా నిలుస్తోంది. పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు ముత్యాలు గుత్తి మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తూ 2011లో మృతిచెందాడు. అతని భార్య సులోచనకు కారుణ్య నియామకం కింద అప్పటి గుత్తిమున్సిపల్ కమిషనర్ ఆమెకు పారిశుద్ధ్య కార్మికురాలిగా కారుణ్య నియామకం కింద నియమించారు. ఆమె ప్రస్తుతం యాడికి పంచాయితీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నప్పటికీ నియామక ఉత్తర్వులు మున్సిపల్ కమిషనర్ అందించడం వల్ల ఆమెకు జీతంచెల్లించేందుకు సాంకేతిక సమస్య ఏర్పడింది. అయితే పంచాయితీ పారిశుద్ధ్య కార్మికురాలికి మున్సిపల్ కమిషనర్ నియమించడం వల్ల ఆమెకు వేతనం అందని పరిస్థితి ఏర్పడింది. గత పదేళ్లుగా తాను చిరుద్యోగి అయినప్పటికీ వేతనం అందక తన వేతనం కోసం ఎందరో అధికారుల చుట్టూ ఆమె వేడుకుంది. చివరకు కోర్టులు, లోకాయుక్తలను ఆశ్రయించగా ఆమెకు వేతనం చెల్లించాలని కోర్టు, లోకాయుక్త కూడా ఆదేశించినా టెక్నికల్ కారణాల వల్ల ఆమెకు జీతం అందని పరిస్థితి ఏర్పడింది. నాలుగు నెలల క్రితం జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి 10 ఏళ్లుగా తనకు జీతం రాలేదని, తమను ఆదుకోవాలని విన్నవించింది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ డిపిఓ ప్రభాకర్‌రావుకు సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. దీనిపై స్పందించిన డిపిఓ పూర్తి రికార్డులను పరిశీలించడంతోపాటు రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో, రాష్ట్ర ఫైనాన్స్ విభాగాలకు స్వయంగా వెళ్లి సమస్యనుపరిష్కరించే దిశగా వ్యక్తిగత చొరవ తీసుకుని బాధితురాలు సులోచనకు రావాల్సిన 10ఏళ్లజీత భతాయలు, డిఎలు, ఇంక్రిమెంట్లతో కలిపి రూ.27 లక్షలను ఒకేసారి మంజూరు చేయించగా రెండు రోజులక్రితం నేరుగా ఆమె అకౌంట్‌కు 10ఏళ్ల జీతం ఒకేసారి జమా అయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమానికి, అధికారుల చొరవ మూలంగా పారిశుద్ధ్య కార్మికురాలికి న్యాయం జరిగింది.

# అందరికీ విద్య సీఎం జగన్ సంకల్పం

**- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

అందరికీ విద్య అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టరని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్ జగన్ ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు కట్టుబడి తానూష ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల, కెఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వ్యాసచరనపోటీలు నిర్వహిం చారు. విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా కెఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. మీరు చదవండి, చదివించేందుకు ప్రభుత్వం సిద్దంగాఉందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేలా తానూషా చేస్తున్న కార్యక్రమాలను ఈస ందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, రాష్ట్ర నాటక కళామండలి చైర్మన్ హరిత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీచైర్మన్ రామలక్ష్మి, వైసీపీ నాయకులు బిసి రమేష్‌గౌడ్, మాజీ రిజిస్ట్రార్ విలియం పురుషోత్తం, కెఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని చితకబాదిన కరస్పాండెంట్

**- అవమానంతో ఆత్మహత్య చేసుకున్న వైనం**
**- రామన్ పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన**
**- పాఠశాలను సీజ్ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి**
**- కూడేరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు**



హరికృష్ణ (ఫైల్)

**అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

ఓ విద్యార్థిని కరస్పాండెంట్ చితికబాదాడు. ఆ అవమానం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్ళితే...కూడేరు మండలం ముద్దలాపురం గ్రామానికి సావిత్రి, రమేష్ కుమారుడు హరికృష్ణ అనంతపురం పట్టణంలో సాయినగర్ మొదటి క్రాస్ చివర్లో ఉన్న రామన్ ప్రైవేట్ స్కూల్లో గత నాలుగు సంవత్సరాలుగా అక్కడే చదువుతూ అక్కడే హాస్టల్లో ఉంటున్నాడు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాడు. అయితే ఆ విద్యార్థి అక్కడే చదువుతున్న ఒక అమ్మాయితో ప్రేమ వ్యవ హారం నడుపుతున్నాడే కారణంతో బుధవారం కరస్పాండెంట్ ఆ విద్యార్థిని చితికబాదాడు. అప్పుడు ఆ విద్యార్థి చేతికి రక్తగాయం కూడా అయినట్లు సమాచారం. ఆ తర్వాత కరస్పాండెంట్ విద్యార్థిని తన ఇంటటికి పంపించేశాడు. గురువారం ఆ విద్యార్థి తన నివాసంలో ఆత్మహత్య చేసుకు న్నారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు బోరుమని విలపించారు. తన కుమా రుడు చావుకి ఆ కరస్పాండెంటేనని ఆరోపించారు. అదే విధంగా ఈఘటనపై ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఇతర సంఘాల నాయకులు కలిసి రామన్ పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. విద్యార్థి చావుకు కారణమైన కరస్పాండెంట్‌ని వెంటనే అరెస్ట్ చేయాలని, అలాగే పాఠశాలను కూడా సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న అనంతపురం ఎంఈఓ వెంకటస్వామి పాఠశాల వద్దకు చేరుకుని ఘటనపై ఆర్జేడీ-డీఈవో దృష్టికి తీసుకెళ్ళారు. తాత్కాలికంగా పాఠశాలను సీజ్ చేశారు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కూడేరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అయితే ఈ ఘటన నుంచి ఆ కరస్పాండెంట్‌ని కాపాడేందుకు ఓ ప్రైవేట్ స్కూల్ సంఘం నాయకుడు తీవ్రంగా ప్రయత్నియిస్తున్నట్లు సమాచారం. కావున సంబంధిత ఉన్నతాధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలు

# రీ సర్వే సమస్యల పరిష్కారానికి మొబైల్ మేజిస్ట్రేట్ నియామకం

**అనంతపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో**

వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకము ద్వారా చేపట్టిన రీ సర్వేలో సమస్యల పరిష్కారానికి ప్రతి మండలంలోనూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు నేతృత్వంలో మొబైల్ మేజిస్ట్రేట్‌లను నియమించామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సర్వేలో మార్పులు, చేర్పులు చేసేందుదకు తహశీల్దారు, జెసి లాగిన్ లలో ఎనేబుల్ ఆప్షన్ ఇచ్చామని తెలిపారు. శాశ్వత భూ హక్కు పథకంపై గురువారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని 5 నియోజకవర్గాల్లోని మొత్తం 41 గ్రామాల్లో రీ సర్వే విజయవంతంగా పూర్తి చేసి భూ హక్కు పత్రాల పంపిణీ చేపట్టామన్నారు. ఇప్పటి వరకు 60 శాతానికి పైగా హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. త్వరలోనే మిగిలిన వారికి సైతం హక్కు పత్రాల పంపిణీ చేస్తామని, హక్కు పత్రంలో తప్పులు గుర్తిస్తే రీ సర్వే తహశీల్దార్‌ను సంప్రదించాలన్నారు. సమస్య కొనసాగినట్టయితే తహశీల్దారు/ఆర్డిఓ/కలెక్టర్ కార్యాలయాల్లో వినతిపత్రం ఇవ్వాలని కోరారు.



జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**ఇప్పటి వరకు అనంతపురం జిల్లాలో పూర్తయిన రీ సర్వే వివరాలు :**

తుది ఆర్ఓఆర్ పనులు పూర్తి అయిన గ్రామాలు అండ్ గ్రామ కంఠం పత్రాల సంఖ్య 41, ప్రైవేట్ ఖాతాల సంఖ్య 23369, వ్యక్తిగత సమాచార రిజిస్ట్రార్ పూర్తి అయిన గ్రామాల సంఖ్య 41, ద్విభాషా డేటా పూర్తి చేసిన గ్రామాల సంఖ్య 41, దిద్దు బాట్లు చేసిన ఖాతాల సంఖ్య 6726, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రీ సర్వే జరిగిదని, డ్రోన్లు, నిరంతరాయంగా పనిచేసే రిఫరెన్స్ స్టేషన్లు, జిఎన్ఎస్ఎస్ రోవర్లు వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దేశంలోనే ఈ సమగ్ర రీ సర్వేను చేపట్టిన మొదటి రాష్ట్రం మనదేనన్నారు. గ్రామ కంఠం (గ్రామ నివాసాలు), పట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులతో సహా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను సర్వే చేయడానికి ప్రభుత్వం ప్రయత్నాన్ని ప్రారంభించిందన్నారు. ఈ గ్రామ స్థలాలు, మున్సిపల్ భూములను కూడా తొలిసారిగా సర్వే చేస్తున్నారన్నారు. సర్వే ఆఫ్ ఇండియా, రెవెనూ , సర్వే, పంచాయితీ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ శాఖ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టారన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే జగనన్న లక్ష్యం

**- ఎమ్మెల్యే దుద్దుకంట శ్రీధర్‌రెడ్డి**

**ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

ఇళ్లులేని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కళ నెరవేర్చడే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం జగనన్న హౌసింగ్ ఉత్సవాల్లో భాగంగా పాల్గొనేందుకు ఎమ్మెల్యేతో పాటు హౌసింగ్ పిడి నాగరాజు, ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, సర్పంచ్ గోవిందు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట మాట్లాడుతూ జగన్ మూడున్నరేళ్ల పాలనలో పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపడానికి సొంతింటి కళను సాకారం చేయడానికి జగనన్న కాలనీల్లో వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నా రన్నారు. మండల వ్యాప్తంగా 3762 ఇళ్ల మంజూరయ్యాయని లబ్ధిదారులు వాటిని సకాలంలో నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా లబ్ధిదారులకు హౌసింగ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తే నిర్మాణాలు కూడా అంతే త్వరతగతిన పూర్తి చేసుకునేందుకు వీలవుతుందని ఆయన వెల్లడించారు. ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వ ఖజానాలో పుష్కలంగా నిధులు ఉన్నాయని హౌసింగ్ నిర్మాణాలు ఉగాదిలోపు పూర్తిచేయాలని ఆయన కోరారు. హౌసింగ్ నిర్మాణాలు చేసుకునేందుకు లబ్ధిదారుల సౌకర్యార్థం ఓడీచెరువు మండలంలో 5 ఇసుక రీచ్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. లబ్ధిదారులకు ఇసుక అవసరాన్ని బట్టి సంబంధిత అధికారులతో ఇసుక రవాణా రసీదు పొంది ఇసుకను సరఫరా చేసుకోవాలని తెలిపారు. అనంతరం హౌసింగ్ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పత్రాలతో పాటు 20 ప్యాకెట్ల సిమెంటును ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ పోలప్ప, వైసిపి పట్టణ కన్వీనర్ కోళ్ల క్రిష్ణారెడ్డితో పాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఇంటి నిర్మాణ పత్రాలు అందచేస్తున్న ఎమ్మెల్యే

# నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బండారు శ్రావణిశ్రీకి సహకరిస్తారా..?

**గార్లదిన్నె, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

శింగనమల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బండారుశ్రావణిశ్రీని కేటాయించినప్పటికీ నియోజకవర్గంలో మాత్రం ఆమెకు ఎక్కడ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రూపు తగాదాల వల్ల ఇప్పటి వరకు ఇన్‌చార్జ్‌గా సహకరించినటువంటి దాఖలాలు కనిపించడం లేదని బహిరంగంగానే తెలుగు దేశం పార్టీకి చెందిన కొందరు నాయకులు తెలియజేస్తున్నారు. అయితే రాబోయే ఎన్నికల్లో బండారు శ్రావణిశ్రీకి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేటాయిస్తే కొందరు నాయకులు నియోజకవర్గంలో తెలుగు దేశం అభ్యర్థిని గెలిపించి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిచేస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. అయితే గడిచినటువంటి 2019 ఎన్నికల్లో కొందరు జిల్లా నాయకులు ప్రవేశంతో కాదనలేక కలిసి ప్రచారాలు చేసినప్పటికీ సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిల ఫలితాలు మాత్రం ఎక్కడ కనిపించలేదు. అయితే అప్పటి ఎమ్మెల్యేకు టికెట్ కావాలంటూ కొందరు నాయకులు అధిష్టానం వద్ద పట్టుపట్టడంతో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మాత్రం కరాఖండిగా బండారు శ్రావణిశ్రీకే టికెట్ కేటాయించడం జరుగుతుందని ఆమెతోనే కలసి అందరూ పనిచేయాలని తెలియజేశారు. అయితే ఎన్నికల అనంతరం ఎవరికీ వారే యమునాతీరు అన్న విధంగా వ్యవహరిస్తూ పార్టీ కార్యక్రమాలను జరుపుకుటూ పోతున్నారు. అయితే రాబోవు ఎన్నికల్లో మాకు మరో అభ్యర్థి అయితే నియోజకవర్గంలో గెలుపొందడం సాధ్యపడటం అవుతుందని ఇటీవల కాలంలో అధిష్టానం వద్ద తమ ఆవేదనలను వ్యక్తపరిచినట్లు తెలుస్తోంది. అయితే అధిష్టానం మాత్రం ఎవరికి టికెట్టు కేటాయించే విషయాలపై స్పష్టత ఇవ్వకుండా ప్రస్తుతానికి శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఉంటారంటూ పార్టీలో ఎక్కడా వర్గ విబేదాలు కనిపించకుండా పార్టీ కార్యక్రమాలను కొనసాగించడానికి అధిష్టానం శింగనమల నియోజకవర్గంలో ద్విసభ్య కమిటీ సభ్యులను నియమించినప్పటికీ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీలో మాత్రం గ్రూపు తగాదాలుఎక్కడికక్కడ అలాగే కొనసాగుతున్నాయి. ఇలాంటి తరుణంలో మరో వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థిగా తెలుగు దేశం పార్టీ నిర్ణయిస్తే తెలుగు దేశం పార్టీ కోసం తన ఉద్యోగాన్ని సైతం రాజీనామాచేసి 2014 ఎన్నికల్లో బండారు రవికుమార్ పోటీ చేయాలనేటువంటి సంకల్పంతో నిర్ణయించుకున్నప్పటికీ అధిష్టానం నుంచి అన్ని ఆశీస్సులు పొందిన చివరి క్షణంలో కలిసి రాకపోవడంతో అప్పటికప్పుడు మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్నటువంటి యామిని బాలకు తెలుగు దేశం పార్టీ టికెట్ కేటాయించడం జరిగిందని అత్యధిక మెజార్టీతో యామినిబాల గెలుపొందడం జరిగిందని అయితే అప్పటి నుంచే తెలుగు దేశం పార్టీలో నాయకులు గ్రూపులుగా ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా కూడా గ్రూపులు ఏర్పడి అధిష్టానానికి ఫిర్యాదు చేసినటువంటి సందర్భాలు కూడా ఉన్నాయని అయితే అనంతరం పెద్దలు ఎమ్మెల్సీ శమంతకమణి నియోజకవర్గ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఒకే కుటుంబం లాంటి తెలుగు దేశం పార్టీలో గ్రూపులు తగదని అందరూ కలిసి కట్టుగా పనిచేస్తేనే బాగుంటుందని ఆమె తెలియజేయడంతో అందరూ కలసి తెలుగు దేశం పార్టీ కార్యక్రమాలునిర్వహించే వారని అయితే 2019 ఎన్నికల్లో మాత్రం శింగనమల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా చివరి క్షణంలో బండారు శ్రావణిశ్రీకి టికెట్ కేటాయించడంతో కొందరు నాయకులకు మాత్రం ఆమెకి టికెట్ కేటాయించడం మింగుడు పడకపోవడంతో ఎన్నికల్లో సరిగా సహకరించలేదని అధిష్టానానికిఎన్నికల అనంతరం బండారు శ్రావణిశ్రీ ఫిర్యాదు చేయడం జరిగిందని, నాటి నుండే నేటి వరకు గ్రూపులుగా విడిపోవడం జరుగిందని పలువురు చర్చించుకుంటున్నారు. అయితేరాబోయే ఎన్నికల్లో బండారు శ్రావణిశ్రీకి టికెట్ కేటాయిస్తే నాయకులు కలిసి పనిచేస్తారా లేక మరొకరికి కేటాయిస్తారా అన్నది ఆసక్తికరంగా మారుతోంది.



నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ

# ఆటో బోల్తా

## ఒకరు మృతి.. 9 మందికి తీవ్ర గాయాలు

**- మెరుగైన చికిత్స అందించండి**
**- బాధితులకు ఎమ్మెల్యే తోపుదుర్తి అండ**
**- ఆటోలో వెళ్తున్న చెన్నేకొత్తపల్లి మంలడం, అంత న్యామద్దెల గ్రామం కూలీలే**
**- సమాచారం అందుకుని హుటాహుటిన చెన్నేకొత్తపల్లికి వెళ్లిన ఎమ్మెల్యే**
**- ఆసుపత్రితిలో బాధితులకు పరామర్శ**
**- మృతుని కుటుంబానికి 50వేలు, క్షతగాత్రులకు 20వేలు ప్రకటించిన ఎమ్మెల్యే**



**చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల గ్రామానికి చెందిన పలువురు కూలీలు గురువారం ఒంటికొండ గ్రామానికి కూలీ పనికోసం వెళ్లారు. పని ముగించుకుని ఆటోలో తిరిగి వస్తుండగా చెన్నేకొత్తపల్లి సమీపాన పెద్దమ్మ గుడి సమీపన గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి డీ కొట్టింది. అదుపు తప్పిన ఆటో రోడ్డు పక్కనే ఉన్న గుంతలోకి దూసుకుపోయి బోల్తా పడింది. ప్రమాదంలో, నాగేపల్లి అంజక్క అక్కడికక్కడే మృతి చెందగా 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను చెన్నేకొత్తపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హుటాహుటిన చెన్నేకొత్తపల్లికి చేరుకున్నారు. ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం బాధజతులను అనంతపురం ఆసుపత్రికి తరలించారు. రోజు కూలీ చేసుకునే కుటుంబాలకు ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి అండగాఉంటామన్నారు. తనవంతుగా తక్షణ సాయం కింద మృతిచెందిన కుటుంబానికి 50వేల రూపాయలు, క్షతగాత్రులకు 20వేల రూపాయలు అందిస్తామని ప్రకటించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించే విధంగా వైద్యాధికారులను ఆదేశించారు.





బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి





# గడపగడపకు మన ప్రభుత్వం

**పంట పొలాలకు నీరు ఇచ్చి ఆదుకున్నారు.. కృతజ్ఞత తెలిపిన గ్రామస్తులు**

**పెద్దపప్పూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

బోరు బావుల్లో నీరు లేక పంటలు పెట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లమని మీరు ఎమ్మెల్యే అయిన తరువాత ముచ్చుకోట రిజర్వాయర్‌కు నీరు ఇచ్చి బీడు భూములను సాగుభూములుగా మార్చారు మీరు మా ఊరి దేవుడయ్యా అంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ముచ్చుకోట గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ముచ్చుకోట గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి ఒటికి వెళ్లి ప్రభుత్వం నుండి కుటుంబానికి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంత ఆర్థిక ఇబ్బందులు వున్నా సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల గుండెల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలిచిపోయారన్నారు. ఓ వైపు సంక్షేమ పథకాల అమలు చేస్తూ మరోవైపు గ్రామాల అభివృద్ధికి సిఎం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సచివాలయాలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సొంత గ్రామాల్లోనే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు ఉపాధిహామి కౌన్సిల్ సభ్యులు వేమనాథరెడ్డి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైస్ఎంపిపి బొందలదిన్నె రామిరెడ్డి, జెడ్పిటిసి రమాదేవి, వైసిపి జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, జూటూరు ఎంపిటిసి అనిల్‌కుమార్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

# ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేస్తా

**మాస్ మహారాజా రవితేజ,కమర్షియల్ మేకర్ త్రినాధరావునక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధమాకా'.. రవితేజ సరసన టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందిన ఈచిత్రానికి వివేక్ కూచిభొట సహనిర్మాత.. భారీ అంచనాల మధ్య ఈచిత్రం డిసెంబర్ 23న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో రవితేజతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



**ధమాకా ప్రమోషన్స్‌లో కొత్తగా కన్పిస్తున్నారు. ఫ్యాన్ మీట్ జరిగింది కదా?**
ఫ్యాన్స్‌తో కలవటం జరుగుతూనే ఉంటుంది.. ఫ్యాన్ మీట్‌ని చాలా ఎంజాయ్ చేశాను. అన్నిచోట్లా పాజిటివ్‌గా ఉంది.. ఆ పాజిటివిటీనే మనల్ని ముందుకు తీసుకెళ్తుంది.

**ఏసినిమా ప్రమోషన్లలోనూ సినిమా గురించి పెద్దగా మాట్లాడరు. హైప్ ఇవ్వరు కదా?**
ఇపుడే కాదండీ.. మొదటి నుంచి నేనింతే.. మనం మాట్లాడకూడదు.. సినిమానే మాట్లాడుతుంది.. సినిమా విడుదలైన తర్వాత ఆటోమేటిక్‌గా సినిమానే మాట్లాడుతుంది కదా..

**ధమాకా ఎలాంటి సినిమా?**
ధమాకా మంచి ఎంటర్‌టైనరన..రాజాది గ్రేట్ తర్వాత అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చేయలేదు.. ధమాకా ఫుల్ ఎంటర్‌టైనర్.. జనాలు బాగా ఎంజాయ్ చేస్తారు.

**ఈ మధ్య మీనుంచి సీరియస్ సినిమాలు వచ్చాయి కదా. అటువైపు వెళ్లటానికి కారణం?**
అన్నీ ప్రయత్నించాలి కదా.. ఫలితం మాకు పక్కన పెడితే ప్రయత్నం జరుగుతూనే ఉండాలి

**ధమాకా..సినిమాను రౌడీ అల్లుడుతో పోలుస్తున్నారు?**
మా రచయిత ఈ మాట చెప్పే ఉంటారు. తెలుగులో ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలు మొదలుపెట్టింది చిరంజీవిగారు తర్వాత మేమంతా ఫాలో అయ్యాం.. ధమాకా, రౌడీ అల్లుడు లాంటి ఎంటర్‌టైనర్‌మెంట్ సినిమాలే.అందులో ఎలాంటి సందేహం లేదు.



నాకు ఊహ తెలిసినప్పటి నుండీ ఇలానే ఉన్నాను. నెగిటివిటీ పక్కన పెట్టేసి ఆనందంగా పాజిటివ్‌గా ఉండటమే తెలుసు.. నా స్ట్రగుల్‌ను కూడ ఎంజాయ్ చేశాను.. నా లైఫ్‌లో ఎలాంటి రిగ్రేట్ లేదు.. నేను ఎలాంటి ఒత్తిడి తీసుకోను

**ఈ మధ్య కొత్త రచయితలతో ఎక్కవ పనిచేస్తున్నారు కదా?**
ఈ మధ్య కాదు. ఎప్పటి నుంచో ఉంది.. నాకు కొత్త దర్శకులతో పనిచేయటం ఇష్టం. వాళ్లలో ఒక ఆకలి, తపన ఉంటుంది.. నేను అలా వచ్చినవాడినే కదా..

**మీ ఎనర్జీ భీమ్స్‌కి ఇచ్చినట్టు ఉన్నారు?**
రెచ్చిపోతున్నాడు (నవ్వుతూ).. ధమాకా ఆల్బమ్ ఇరగదీశాడు.. తను చాలా మంచి ట్యూన్ మేకర్.. ధమాకా సౌండ్ అదిరిపోయింది.. అన్నిపాటలూ అద్భుతంగా చేశాడు..

**దర్శకుడు త్రినాధరావు నక్కిన గురించి?**
త్రినాధరావునక్కినతో చాలా సరదా సరదాగా ఉంటుంది. తనతోపనిచేయటం అందరికీ కంఫర్ట్‌బుల్‌గా ఉంటుంది.

**రచయిత ప్రసన్న గురించి?**
ప్రసన్న అద్భుతంగా రాశాడు.. ఈసినిమాలో డైలాగులు చాలా ఎంజాయ్ చేస్తారు. ప్రసన్న, త్రినాధరావు కాంబో చక్కగా కుదిరింది.. వాళ్ల కాంబినేషన్‌లో అన్నీ వర్కవుట్ అయ్యాయి. ఇదీ అలాగే ఉంటుంది.

**శ్రీలీల పెద్దస్టార్ అవుతుందని చెప్పారు కదా?**
కచ్చితంగా పెద్ద స్టార్ అవుతుంది. అందం, ప్రతిభ రెండూ ఉన్నాయి.. మంచి డ్యాన్సర్,వాయిస్, ఎనర్జీ అన్నీ ఉన్నాయి. పైగా తెలుగమ్మాయి. తప్పకుండా పెద్దస్టార్ అవుతుంది..

**కథల ఎంపికలో మీ జడ్జిమెంట్ ఎలా ఉంటుంది?**
కత నచ్చితే ఓకే చేస్తాను. ఇంకాస్త పక్కాగా చేసుకుని రమ్మంటాను.. ముందు కథ నచ్చాలి. కథ నచ్చకుండా కాంబినేషన్ గురించి చేసే ప్రసన్తే లేదు. నేనేకాదు ఎవరూ కథ నచ్చకుండా చేయరు.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో మళ్లీ మళ్లీ పనిచేస్తానని చెప్పార?**
పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు అద్భుతం.. నాకు చాలా నచ్చారు. వ్యక్తిగతంగా కూడ చాలా ఇష్టం.. చాలా పాజిటివ్‌గా ఉంటారు. అలాంటి వారికి విజయాలు వస్తే చాలా మందికి ఉపాధి కలుగుతుంది.. అలాంటి వారికి హిట్లు రావాలి.. వారితో ఎన్నిసార్లయినా పనిచేస్తాను.

**ఓటిటి మీ ఆలోచనా ధోరణిని మార్చిందా?**
లేదు. ఓటిటి వేరు, థియేటర్‌వేరు. ఓటిటికి నేను ప్రభావితం కాను.

**మీ బ్యానర్‌లో సినిమాలు చేస్తున్నారు కదా.. కథలు వింటారా?**
తప్పకుండా వింటాను. నిర్మాతకు కథ తెలియాలి.. పెట్టుబడి పెడుతున్నాం. గుడ్ బ్యాడ్ అగ్లీ అన్నీ తెలుసుకుంటాం.. మా బ్యానర్‌లో వచ్చేసినిమాలు గురించి త్వరలో చెబుతాం..

**మీ అబ్బాయినిహీరోగా ఎపుడు లాంచ్ చేస్తున్నారు?**
దానికి చాలా టైమ్ ఉంది.. ప్రస్తుతానికి ఆలోచనే లేదు.. చదువుకుంటున్నాడు.

**'వాల్తేరు వీరయ్య' గురించి ?**
పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నా. పండక్కి చూసి మీరు చెప్పండి.. చిరంజీవిగారంటే నాకు చాలా ఇష్టం. అన్నయ్యతో సినిమా చేయటం గొప్ప అనుభవం.. కథ, క్యారెక్టర్ అద్భుతంగా కుదిరాయి.. పైగా బాబీ దర్శకుడు.

**పాన్ ఇండియా సినిమాల గురించి?**
కథలో పాన్‌ఇండియా కంటెంట్ ఉండాలి. ప్రస్తుతం పాన్‌ఇండియా ప్రాజెక్టు టైగర్ నాగేశ్వరరావు చేస్తున్నాను. అది చాలా బాగుంటుంది. అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది.

**వరుగా సినిమాలు చేస్తున్నారు కదా.. ఈ పేజ్‌ని ఎంజాయ్ చేస్తున్నారా?**
నేను జీవితంలో ప్రతి క్షణాన్నిఎంజాయ్ చేస్తాను. షూటింగ్ అంటే పండగ నాకు. నాకు ఏ రోజు బోర్ కొట్టదు.. బోర్ అనే పదం నా డిక్షనరీలో లేదు.

**మీ ప్లానింగ్స్ ఏంటి?**
నేను పెద్దగా ప్లాన్‌చేసుకోను.. ఫ్యూచర్ గురించి పెద్దగా ఆలోచించను, ప్రజంట్‌ను ఎంజాయ్ చేస్తాను.

# సంక్రాంతి బరిలోకి అజిత్ 'తెగింపు'



కోలీవుడ్, టాలీవుడ్‌లో స్టార్ హీరోగా అజిత్‌కుమార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే.. అజిత్ నటించే సినిమాలు తెలుగులో డబ్ అవుతూ ఉన్నాయనే సంగతి తెలిసిందే.. డబ్బింగ్ సినిమాల ద్వారా తెలుగు వారికి దగ్గరైన అజిత్ తన కొత్త సినిమాతో సందడి చేసేందుకు రెడీ అయ్యారు. సంక్రాంతి బరిలోకి అజిత్‌కుమార్ 'తెగింపు' అంటూ రాబోతున్నారు. తునివు అంటూ తమిళంలో సందడి చేయనున్న అజిత్, రెండు తెలుగు రాష్ట్రాల్లో తెగింపు అనే టైటిల్‌తో రాబోతున్నారు. తలా అంటూ ముద్దుగా పిలుచుకునే అజిత్‌కుమార్ సినిమాలకు కోలీవుడ్‌లో మంచి డిమాండ్ ఉంటుంది.. తెలుగులోనూ అజిత్ సినిమాకు ఫుల్‌క్రేజ్ ఉంటుంది.. ఇపుడు సంక్రాంతి బరిలోకి తెగింపు అంటూ అజిత్ రాబోతున్నాడని తెలియటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈసినిమాను బోనీ కపూర్ , జీస్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. హెచ్ వినోద్ తెరకెక్కించారు.. ఈ సినిమాకు జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. రాధాకృష్ణ ఎంటర్‌టైన్ మెంట్స్, ఐవీఐ ప్రొడక్షన్ సంయుక్తంగా తెగింపు చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది.. సంక్రాతి బరిలోకి రాబోతున్నట్టు మేకర్స్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈచిత్రంలో మంజు వారియర్, జాన్ కొక్కెన్, సముద్రఖని ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.

# అందరూ ఫ్రెష్ ఫీల్ అవుతారు

**కార్తికేయ2 వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత యంగ్‌హీరో నిఖిల్ సిద్దార్థ నటించిన చిత్రం '18 పేజెస్'.. జీఏ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు బన్నీ వాసు నిర్మాత. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమాను మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 23న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరో నిఖిల్ మీడియాతో సినిమా విశేషాలు పంచుకున్నారు. ఆయన మాటల్లోనే..**




కార్తికేయ వంటి అడ్వెంచర్ సినిమా తర్వాత చేస్తున్న 18 పేజెస్ సినిమా చాలా ఇంటెన్సివ్ క్రేజీ లవ్‌స్టోరీ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. నాకు క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు అంటే చాలా ఇష్టం. అయితే నేను మొదటిసారి ఎమోషనల్ ఫిలిం చేశాను. సుకుమార్ గారి రైటింగ్స్ కాబట్టి బాగా ఇన్వాల్వ్ అయ్యి నా క్యారెక్టర్‌నుచాలా బాగా డిజైన్ చేశారు. అలాగే సినిమా కూడచాలా బాగా వచ్చింది.. ఈ సినిమాలో ఉన్న నా క్యారెక్టర్‌లో ఫ్యామిలీ ఎమోషన్స్ బాగా ఉన్నందున పేరెం ట్స్ కూడ కనెక్ట్ అవుతారని అనుకుం టు న్నాను.. ఈ సినిమా చేసేటపుడు మొదట తెలుగు మాత్రమే చేద్దామనుకున్నాం. కానీ పాన్‌ఇండియా సిని మా చేద్దాం అనుకోలేదు.. ఇపుడు ఈ రషెస్ చూసిన తర్వాత హిందీకి వెళ్లాలా? లేదా? అనేది ప్రొడ్యూసర్స్ డిసైడ్ చేస్తారు.. ఈ సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు. 18పేజెస్ చిత్రం ప్యూర్ లవ్‌స్టోరీ.. స్టూడెంట్స్‌కు యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. బ్రేకప్ అయినా సరే, మళ్లీ కలుసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఎందుకు బ్రేకప్ ఎందుకు అయ్యారు ఎలా అయ్యారు. వారు రీ కనెక్ట్ఎలా అయ్యారు అనే విధంగా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది.. ఇది సోషల్ మెసేజ్ కాదు కానీ ఇపుడున్న స్టూడెంట్స్ అందరూ బాగా ఎంజాయ్ చేస్తారు. ఒక్క యూత్ మాత్రమే కాకుండా ఫ్యామిలీ అందరూ కూడ కనెక్ట్ అవుతారు.. సుకుమార్‌గారు మార్క్ లవ్‌స్టోరీ కాబట్టి ఆయన మార్క్‌కు తగ్గట్టే రాసిన లవ్‌స్టోరీ ఉంటుంది. అనుపమతో కార్తికేయ సినిమా చేసే టైమ్‌లో ఆ సినిమాకు చాలా రోడ్ జర్నీ చేశాం.. అపుడే తనతోమంచి బాండింగ్ ఏర్పడింది.. మళ్లీ తనతో రెండో సినిమా చేయటం చాలా హ్యాపీగా ఉంది.ఈసినిమాలో ఎమోషన్స్ బాగా ఉంటాయి.. తనునందిని క్యారెక్టర్ కోసం చాలా కష్టపడింది.. నెక్స్ వచ్చే సినిమాల్లో కూడ కార్తికేయ2 తర్వాత నాకు ఐడియా వచ్చింది.. దాని ప్రకారంగా ఇక ముందు సెలక్షన్ చేసే ప్రతి కథలో నేషనల్ వైడ్‌కు టచ్ ఉండేలా చూసుకుంటూ అన్ని భాషలకు ఉపయోగాపడేలా జాగ్రత్త లు తీసుకుంటాం.. నెక్స్ చేసే సినిమాలు కూలా అలాగే చేస్తాను. ఈసినిమా తర్వాత వచ్చే స్పై తర్వాత వచ్చే రెండు సినిమాలు కూడ అన్ని భాషలకు ఉపయోగపడేలా ఉంటాయి.

# 'టాప్ గేర్' 30న రిలీజ్





విలక్షణ నటనతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న హీరో ఆది సాయికుమార్. 2011లో ఇండస్ట్రీలో అడుగుపెట్టి వైవిధ్యమైన కథలతో అలరిస్తున్నారాయన.. రోల్ ఎలాంటిదైనా సరే అందులో లీనమవుతూ ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించారాయన.. అంచెలంచెలుగా ఎదుగుతూ, క్లాస్, మాస్ ఆడియెన్స్ మెప్పు పొందుతున్నారు.ఇదిలా ఉండగా 2022 మొత్తం కూడ బాక్సాఫీసు వద్ద ఆది సాయికుమార్‌ట్రెండ్ కన్పించింది. వరుస ఆఫర్లు అందుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుననఅనరు. టాలీవుడ్‌లో రాణిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం తెలుగులో టాప్‌గేర్ చేస్తున్నారాయన.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణ సారథ్యంలో రూపొందుతున్న ఈసినిమాకు నంబంధించి ఇప్పటి వరకు వదిలిన అన్ని అప్‌డేట్స్ విశేష స్పందన తెచ్చుకోవటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.. డిసెంబర్ 30న ఈసినిమాను గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. తాజాగా ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యు బైఎ సర్టిఫికెట్ అందుకుంది. గ్రిప్పింగ్ థ్రిల్లర్ మూవీగా ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారని సెన్సార్ బోర్డు సభ్యుల అభినందనలు వచ్చాయని మేకర్స్ తెలిపారు. కాగా డిసెంబర్23 ఆది సాయి కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు మేకర్స్..




## ఘనంగా సంతోషం ఓటిటి అవార్డులు

ప్రముఖ నిర్మాత, సంతోషం అధినేత సురేష్ కొండేటి.. 21 ఏళ్లగా సంతోషం సౌత్ ఇండియన్‌ఫిల్మ్‌య అవార్డులను అందిస్తూ వస్తున్నారు. తొలిసారిగా సంతోషం ఓటిటి అవార్డుల ఒకటో ఎడిషన్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. అలాగే సంతోషం 21వ సౌత్ ఇండియా ఫిల్మ్అవార్డుల కర్టెర్ రైజన్‌ను కూడ ఘనంగా నిర్వహించారు. ప్రముఖుల సమక్షంలో సినిమాలు, వెబ్‌సిరీస్‌ల ద్వారా 2021-22 ఏడాదులకు ప్రేక్షకులను అలరించిన నటీనటులు, టెక్నీషియన్లను సంతోషం అవార్డులతో సత్కరించారు.. ఈసందర్భంగా ఈనెల 26న జరగనున్న సంతోషం గ్రాండ్ ఈవెంట్‌కు సంబంధించిన కర్టెన్ రైజర్‌ను ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, శ్రీలీల విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, శ్రీలీల, విజయేంద్రప్రసాద్, ప్రముఖ నటుడు సాయికుమార్, అచ్చిరెడ్డి, తుమ్మల రామసత్య నారాయణ, బెక్కెంవేణుగోపాల్, మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడారు.



## 'ఎస్ 5 నో ఎగ్జిట్' ట్రైలర్

తారకరత్న, ప్రిన్స్, సునీల్, ఆలీ, సాయికుమార్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న సినిమా ఎస్5 నో ఎగ్జిట్... భరత్ కోమలపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. శౌరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అదూరి ప్రతాప్‌రెడ్డి, దేవు శామ్యూల్, షైక్ రెహీమ్, మొల్కిరెడ్డి గాదె, గౌతమ్ కొండెపూడి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఈనెల 30న థియేటర్లలో విడుదల కాబోతోంది ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు..



## హర్షవర్ధన్‌చే 'కవితా చిత్రమ్' ఆవిష్కరణ

నటుడు, రచయిత బాసంగి సురేష్ రచించిన 'కవితా చిత్రమ్' పుస్తకావిష్కరణ, బాసంగి సురేష్ ప్రధానపాత్రలో నటించిన మట్టి మనిషి చిత్రం ప్రివ్యూను రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా నిర్వహిం చారు.ముఖ్యఅతిథిగా నటుడు, రచయిత,దర్శకుడు హర్షవర్ధన్, గౌరవ అతిథిగా పద్మశ్రీ పురస్కార గ్రహీత చింతల వెంకటరెడ్డి హాజరయ్యారు.. ఈ కవితా చిత్రమ్ పుస్తకావిష్కరణ , మట్టి మనిషి చిత్రం ప్రివ్యూ లో నటుడు, రచయిత హర్షవర్ధన్ చేతులమీదుగా జరిగింది.. సినీ గీత రచయిత తుంబలి శివాజీ, సినీ దర్శకుడు ఎస్‌ఎస్ పట్నాయక్, క్రి బాలాజీ, కాళీచరణ్, మధుసూదనరావు, సంగీత దర్శకుడు సాహిణి శ్రీనివాస్, మట్టి మనిషి చిత్రం దర్శకుడు విరాజ్ పద్మ, నటులు నవీన్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



